



పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా అనుమతులను మంజూరు చేయాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని శంకరన్‌హాల్‌లో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పిఎంఈజిపి రుణాల మంజూరు, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదలైన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జిఎం ప్రసాద్ వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించిన అన్ని అనుమతులను ఆయాశాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎపిఐఐసి జడ్ఎం శేఖర్‌రెడ్డి, డిప్యూటీ జోనల్ మేనేజర్ సురేష్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డిఎం శ్రీకాంత్ ప్రదీప్, డిఆర్‌డిఎ, డ్వామా పీడీలు నాగరాజకుమారి, గంగాభవాని, ఇరిగేషన్ ఎస్‌ఈ దేశ్‌నాయక్, డిఐసి చందర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్ కుమార్, కమిటీ సభ్యులు ఎపికె రెడ్డి, ఒమ్మిన సతీష్ ఉన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ ఓ ఆనంద్

'జికా' వైరస్‌పై ఆందోళన చెందొద్దు : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి-నెల్లూరు

'జికా' వైరస్ పట్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. మర్రిపాడు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన 6 ఏళ్ల వయస్సు కలిగిన బాలుడికి ఈ వైరస్ సోకినట్లు వస్తున్న కథనాల నేపథ్యంలో గురువారం నగరంలోని డిఎంహెచ్‌ఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పుణేలోని ప్రభుత్వానికి సంబంధించిన ల్యాబ్‌కు ఆ బాలుడి రక్త నమూనాలను పరీక్షల నిమిత్తం పంపించామన్నారు. ఆ ఫలితాలు వచ్చేందుకు మూడు నుంచి నాలుగు రోజులు సమయం పడుతుందన్నారు. పూణే ల్యాబ్ నుంచి వచ్చిన



మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ పెంచలయ్య

రిపోర్టును బట్టి మాత్రమే జిల్లాలో జికా వైరస్ కేసు నమోదు అయినది.. కానిది తేలుతుందన్నారు.వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే చేస్తున్నారన్నారు. ఎవరికైనా చలి, జ్వరం, చర్మం మీద దద్దుర్లు, దగ్గు, కళ్లు ఎర్రబడటం వంటి అనారోగ్య లక్షణాలు ఉంటే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వేద్యులను సంప్రదించాలన్నారు. ఆ బాలున్ని మెరుగైన వైద్యం కోసం చెన్నయ్ ,ఎగ్మూర్ పాంతంలోని చిన్నపిల్లల వైద్యశాలకు తరలించామన్నారు. ప్రభుత్వ ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించేందుకు, బాలుడి నుంచి, వారి తల్లిదండ్రుల నుంచి రెండవ సారి రక్తనమూనాలు సేకరించి పూణేకు పంపించామన్నారు. ఆ గ్రామంలో 12 కుటుం బాలకు చెందిన వారి నుంచి రక్తనమూనాలు సేకరించామన్నారు. ఆ గ్రామంలో జ్వరపీ డితులందరి నుంచి రక్తనమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పూణేకు పంపించే ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలకు ఎటువంటి సందేహం ఉన్నా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని లేదా అర్బన్ హెల్త్ సెంటర్లను సందర్శించి అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

అమిత్ షాను భర్తరఫ్ చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు: అంబేద్కర్‌ను అవమానపరిచిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని కోరుతూ కందుకూరు అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం నిరసన జరిగింది. వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానించడమంటే భారత దేశ ప్రజలను అందరినీ అవమానించినట్లేనన్నారు. దళిత బహుజనస నాయకులు కల్లగుంట మోహనరావు,ఎఎడి మాజీ అధ్యక్షులు గేరా చిరంజీవి, అబ్దుల్లా, వీర నారాయణ ,బుద్దిస్ట్ గాండ్ల హరిప్రసాద్, మాజీ కౌన్సిలర్ రేనమాల అయ్యన్న ,మాల ఉద్యోగుల నాయకుడు దమ్ము థామస్, సిహెచ్ శ్రీరాములు, అఖిల భారత మాల సంఘాల జేపీసీ నాయకులు పికోటేశ్వరావు, బి శ్రీను, మల్లిఖార్జున ఉన్నారు.

'నుడా' ప్రతిష్టను పెంచేందుకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు :నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రతిష్ట పెరిగేలా పనిచేసేందుకు అధికారులందరూ సహకరించాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని అత్యుత్సాహంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్ సూర్య తేజ ఆధ్వర్యంలో అధికారులతో కోటంరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు కీలక అంశాలపై చర్చించారు. నుడా పరిధిలో గతంలో చేపట్టిన పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని మంత్రి నారాయణ సహకారంతో పూర్తి చేయాలన్నారు. ఆర్థిక సంవత్సర లక్ష్యాలను చేరుకునేందుకు ఉద్యోగులు సహకరించాలని కోరారు. ఎన్టీఆర్ నక్లెస్ రోడ్, పార్కుల అభివృద్ధివంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. నుడా వైస్ చైర్మన్ సూర్య తేజ మాట్లాడుతూ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలోనగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్పొరేషన్ ప్రజలు కోరుకునే సేవలన్నిటిని వారికి నుడా ద్వారా అందజేస్తామన్నారు. అక్రమ లేఔట్ లపై ఇప్పటికే ప్రత్యేక దృష్టి సారించామని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న లేఔట్లను గుర్తిస్తామని ఆయన వెల్లడించారు. నుడా అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

ప్రయాణికులకు ఉత్తమ సేవలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ప్రయాణికులకు అత్యుత్తమ సేవలందించేందుకు తనవంతు కృషి చేస్తానని ఆర్‌టిసి రీజినల్ నూతన చైర్మన్ సన్న పురెడ్డి సురేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన సర్వేపల్లి నియోజకవర్గం ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి నరుకూరు-అయ్యప్పగుడి వయా చిన్నచెరుకూరు ఆర్‌టిసి బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత, సౌకర్యవంతమైన ప్రయాణానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. తొలుత ఎంఎల్‌ఎలు చంద్రమోహన్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డితో కలసి సురేష్ రెడ్డి బస్సును ప్రారంభించారు. అనంతరం మొట్టమొదటి టికెట్‌ను ఎంపిటిసి సభ్యులు కొణతం రఘుబాబు, బీజేపీ నాయకులు అన్నం శ్రీనివా సులు, తుల్లూరు జనార్దన్, నక్కా సూరిబాబు, ఆరికాటి వెంకటేశ్వర్లు కొనుగోలు చేశారు.


బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎంఎల్ఎలు

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని కొత్తపేటలో వైరల్ జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు గుడ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరాన్ని ఎంపిడిఒ పర్యవేక్షించారు. గ్రామ విధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఫాగింగ్ నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గురువారం చేవూరు రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం బడి నిర్వహించారు.


బ్లీచింగ్ చల్లుతున్న దృశ్యం

'పొలం బడి'లో సూచనలు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం బడి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరిస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.ప్రకతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎలా స్పందించాలో తెలిపారు. రైతు సోదరులందరూ విధిగా పంటల నమోదు చేయించుకోవాలని సూచించారు. వ్యవసాయ సహాయకులు రఘు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.


పొలంబడి దృశ్యం

టెలికం అడ్వయిజరీ కమిటీ డైరెక్టర్‌గా అనూష

ప్రజాశక్తి - లింగసముద్రం :మండల తెలుగు యువత నాయకులు లింగసముద్రం పంచాయతీలోని జంపాలవారిపాలెం గ్రామానికి చెందిన తోపూరి రమేష్ సతీమణి తాటికొండ అనూషను టెలికం అడ్వైజరీ కమిటీ డైరెక్టర్‌గా ఉదయగిరి నియోజకవర్గం నుంచి నియమించారు. ఈ సందర్భంగా రమేష్ అనూష దంపతులు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌ను కలిసి కతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకాన్ని ఉంచి తనను డైరెక్టర్‌గా నియమించేలా సహకరించినందుకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్ కు ధన్యవాదాలు తెలిపారు. కాకర్ల సురేష్‌ను కలిసిన సందర్భంలో అనూషకు శాలువా కప్పి ఎంఎల్ఎ సత్కరించారు. అనంతరం ఎంఎల్ఎ సురేష్ తో కలిసి అనూష కేక్ కట్ చేశారు. అనూషకు పలువురు అభినందనలు తెలిపారు.


ఎంఎల్ఎ 'కాకర్ల'తో కలిసి కేక్ కట్ చేస్తున్న అనూష

ఏకపక్షంగా చేపల చెరువులకు వేలం

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :మండలంలోని చిన్నలాటరపిలో ఇటీవల పలుచెరువుల్లో చేపల పెంపకానికి సంబంధించి వేలం నిర్వహించారు. అయితే వేలం పాటలో పాల్గొనేందుకు సభ్యత్వ రుసుం కట్టినవారిని వేలంలో పాల్గొనివ్వకుండా పంచాయతీ కార్యదర్శి టి రవీంద్ర తనకు నచ్చినవారితో ఏకపక్షంగా వేలం పాట నిర్వహించారని పలువురు సభ్యత్వం ఉన్న వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయమపై ఎంపిడిఒకు ఫిర్యాదు చేస్తామని చెప్పినప్పటికీ దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ తమ విజ్ఞప్తిని పెడచెవిన పెడుతూ వేలం నిర్వహించారని వాపోయారు. ఈ నేపథ్యంలో తిరిగి వేలం నిర్వహించాలని గ్రామానికి చెందిన పాలకుర్తి సైదులు డిమాండ్ చేశారు.

గ్రంథాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శాఖ గ్రంథాలయాని జిల్లా గ్రంథాలయ సంస్థ ఒంగోలు కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి గురువారం అకస్మాత్తు తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయ చేస్ బకాయి వసూలు కోసం కృషి చేస్తామన్నారు.

22 నుంచి డిగ్రీ సెమిస్టర్ మూల్యాంకనం

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో ఈనెల 22 నుంచి ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఒంగోలు వారిచే నిర్వహించబడిన 3వ సెమిస్టర్ రెగ్యులర్ డిగ్రీ పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ క్యాంప్ నిర్వహించనున్నారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ తెలిపారు.

'టిడ్కో' గృహాల్లో చేరండి..

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలో టిడ్కో గహాల తాళాలు అందుకున్న లబ్ధిదారులంతా ఈనెల చివరి నాటికి గహప్రవేశాలు చేయాలని కమిషనర్ సూర్య తేజ సూచించారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన ద్వారా వివరాలను తెలియజేస్తూ టిడ్కో గహాల ప్రాం గణాలలో నూతనంగా వీధి దీపాలను ఏర్పాటు చేశామని, పారిశుద్ధ్య కార్మికులకు నిరంతరం విధులు కేటాయించి ప్రాంగణాలన్నిటిని అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దామని ప్రకటించారు.

రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్‌ల త్యాగాలు

యువతకు స్ఫూర్తిదాయకం : ఆవాజ్

ప్రజాశక్తి-నెల్లూరు

దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన విప్లవోద్యమ నాయకులు రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్ల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ అన్నారు. గురువారం డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో 1927 డిసెంబర్ 19న కాకోరి రైలు సంఘటనలో భాగంగా విప్లవోద్యమ నేతలు రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్లను బ్రిటిష్ వారు ఉరితీసిన సందర్భాన్ని పురస్కరించుకోని 97వ సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. తొలుత అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ అధికారుల బెదిరింపులను, మతప్రాతిపదిక చిచ్చు పెట్టే ప్రయత్నాలను ధైర్యంగా ఎదిరించి దేశం కోసం ప్రాణం అరించిన రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్‌లు దేశంలో హిందూ-ముస్లిమ్ ఐక్యతకు ప్రేరణగా నిలిచారన్నారు. త్యాగానికి ప్రతీకగా నిలిచారని వారి స్ఫూర్తితో నేటి యువత కూడా దేశంలో జరిగే రాజకీయ మార్పులను గమనించి లౌకిక రాజకీయాల వైపు నిలబడాలన్నారు. ఇంకా మున్సిపల్ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పుల్లయ్య, పజానాట్యమండలి జిల్లా నాయకులు పి సూర్యనారాయణ తదితరులు రాంప్రసాద్ బిస్మిల్ అష్ఫాఖుల్లా ఖాన్ సేవలను కొనియాడారు.ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి సుబ్రహ్మణ్యం, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీపీ నరసింహ, వెంకట రమణ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హర్ష, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, సయ్యద్ అన్సర్ ఉన్నారు ఉన్నారు.



రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్‌ల చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న నాయకులు

కుడి కాలువకు 120 క్యూసెక్కుల నీరు

కొలిక్కిరాని గేటు సమస్య -మరోసారి విఫలం

ప్రజాశక్తి - లింగసముద్రం

రాళ్లపాడు ప్రాజెక్టు కుడికాలువకు 120 క్యూసెక్కుల నీరు వెళ్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు. సైఫన్లు ద్వారా నీరు తూములోకి వెళ్తున్నట్లు చెప్పారు. కాలువకు నీటి సరఫరా పూర్తిస్థాయిలో లేకపోవడంతో చివరి భూములకు నీరు రావడంలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అధికారులు కాలువకు పూర్తిస్థాయిలో నీరు వెళ్లేలా చర్యలు చేపట్టారు. భారీ మోటార్లు తీసుకువచ్చి నీటిని తరలిస్తున్నారు. కాలువకు వెళ్తున్న నీటిని కొన్ని గ్రామాల రైతులు మధ్యలోనే అడ్డుకట్ట వేసి ఆపేయడంతో క్రింది గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటిని అడ్డుకట్ట వేసి ఆపిన రైతులతో కింది గ్రామాల రైతులు వాదనకు దిగు తున్నారు. నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో రైతులు మధ్య గొడవలు జరుగు తున్నాయి. పూర్తిస్థాయిలో నీరు కాలువకు విడుదల చేస్తే ఎలాంటి సమస్యలు ఉండవని తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు. కుడికాలు వద్ద జరుగుతున్న పనులను ఎస్ ఈ వరలక్ష్మి పరిశీలించారు. ప్రాజెక్ట్ డిఇ వెంకటేశ్వర్లు ఎఈలు ప్రాజెక్టు వద్దనే ఉండి ఇబ్బంది చేత పనులు చేయిస్తూ కాలువకు నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

మరోసారి విఫలం

కుడికాలువ తూము గేటును తెరిచేందుకు ప్రాజెక్ట్ అధికారులు మరోసారి ప్రయత్నం చేయగా విఫలం చెందారు. గురువారం మెగా ఇన్ ఫ్రా నిపుణులు సిబ్బంది గేటును తెరిచేందుకు పలు ప్రయత్నాలు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించలేదు. దీంతో వారు కూడా గేటును తీయలేమని చేతులెత్తాశారు. రెండు రోజుల కిందట పోలవరం నిర్మాణంలో భాగమైన డెకమ్ సంస్థ గేటును తెరిచేందుకు ప్రయత్నించగా ఎలాంటి ఫలితం రాలేదు. మరో భారీ కంపెనీ మరోసారి ప్రయత్నించగా ఇలాంటి పురోగతి లేదు. దీంతో ప్రాజెక్ట్ అధికారులు కాలవకు ప్రత్యా మ్నాయ మార్గాల్లో విడుదల చేసేలా చర్యలు చేపట్టారు.


గేటుని తెరిచేందుకు ప్రయత్నిస్తున్న మెగా కంపెనీ నిపుణులు

గుడ్లూరులో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి -గుడ్లూరు : రైతులకు సంబంధించిన భూ సమస్యలను పారదర్శకంగా పరిశీలించి పరిష్కారిస్తామని తహశీల్దార్ జి స్వర్ణ పేర్కొన్నారు. గుడ్లూరు ఒకటో నెంబర్ సచివాలయం వద్ద గురువారం రెవెన్యూ సదస్సు గురువారం జరిగింది. గుడ్లూరు గ్రామానికి చెందిన పలువురు రైతులు తమ సాగు భూముల్లో ఏర్పడిన సాంకేతిక లోపాలు సరిచేయాలని వినతిపత్రాలు సమర్పించారు పట్టా భూములు ఆన్‌లైన్ చేయాలని, పాస్ పుస్తకాల్లో నమోదు కాని పొలం విస్తీర్ణాన్ని నమోదు చేయాలని, తదితర సమస్యలపై 27 మంది రైతులు అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో విఆర్‌ఒ చలమారెడ్డి సచివాలయం- 2 విఆర్‌ఒ తిరుపాలు, సర్పంచి పాలకీర్తి శంకర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇఒ అన్నమ్మ ఉన్నారు.

గిరిజనులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సిపిఎం

గుడ్లూరు సచివాలయం ఆవరణలో గ్రామ సర్పంచి పాలకుర్తి శంకర్ అధ్యక్షతన గురువారం రెవెన్యూ జరిగింది ఈ సందర్భంగా తహశీల్దార్ జి స్వర్ణ అర్జీలు స్వీకరించ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో 40 మంది పేదలు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని అర్జీలు అందజేశారు. స్థానిక గంధర్వ గిరిజన కాలనీ, ఎంఎస్ఆర్ గిరిజన కాలనీ హైస్కూల్ గిరిజన సంఘంలో ఒక్కొక్క గుడిసెలో రెండు, కుటుంబాల వారు నివసిస్తున్నారని ఈ నేపథ్యంలో వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయడమే గాక ఇళ్లు నిర్మించి ఇవ్వాలని గుడ్లూరు మండలం సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు, గుత్తి మల్లికార్జున ఎం వెంకటేశ్వర్లు దామ కష్ణయ్య పాలకీర్చే నాగేశ్వరరావు కొమరగిరి అంజయ్య తిరుమలరావు వెంగమ్మ పొట్లూరు కోటమ్మ అనూష తులసి కొమరగిరి శేషయ్య లావణ్య పాల్గొన్నారు.


అర్జీదారులతో సిపిఎం నాయకులు

నూతన భవనంలోకి 'కెనరా బ్యాంక్

ప్రజాశక్తి - లింగసముద్రం : కెనరా బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా లక్ష్యంగా పనిచేస్తామని కెనరా బ్యాంక్ తిరుపతి సర్కిల్ ఆఫీస్ జనరల్ మేనేజర్ ఐ.పాండురంగ మితంతయ్య చెప్పారు. గురువారం లింగస ముద్రంలోని కోటయ్య సమాధి సెంటర్లో ఉన్న మట్టే వారి కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన నూతన కెనరా బ్యాంక్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.మేళతాళాలతో, పూర్ణకుంభంతో సీనియర్ మేనేజర్ శేషగిరి ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. నూతన భవనంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో విజయలక్ష్మి థియేటర్ సమీపంలో ఉన్న కెనరా బ్యాంకును ఇక్కడికి మార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కెనరా బ్యాంక్ మంచి సేవలందించి వారి మన్ననలు పొందుతుందన్నారు. మండలంలో మూడు గ్రామాల్లో కెనరా బ్యాంక్ సేవలు ప్రజలకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు రీజినల్ ఆఫీస్ ఏజీఎం అడారి నాగరాజు, బ్యాంక్ సీనియర్ మేనేజర్ సిహెచ్ శేషగిరి, మొగిలిచర్ల కెనరా బ్యాంక్ మేనేజర్ ఆర్ వి కె ప్రసాద్, తిమ్మారెడ్డి పాలెం కెనరా బ్యాంక్ మేనేజర్ జి.అవినాష్,బ్యాంక్ సిబ్బంది శ్రీకాంత్, పార్వతి, శశాంక్, మహేంద్ర, వెంకటేశ్వర్లు, మోహన్ రావు,ఏపిఎం సింహాద్రి రావు, వెలుగు సిసిలుఉన్నారు.


జనరల్ మేనేజర్‌ను సత్కరిస్తున్న బ్యాంక్ మేనేజర్,సిబ్బంది

జగన్ జన్మదిన వేడుకలు
ఘనంగా నిర్వహించాలి : బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు : ఈనెల 21న జరిగే వైసిపి అధినేత వైఎస్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాపితంగా ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. పలు సేవా కార్యక్రమాలతో పాటు కేక్ కటింగ్ చేసి మాజీ ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలపాలని సూచించారు.


క్రీడలను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ఉత్సాహంగా వికలాంగుల క్రీడలు

ప్రజాశక్తి-నెల్లూరు

సంయుక్త ప్రాంతీయ కేంద్రంలో గురువారం వికలాంగుల క్రీడా కార్యక్రమాలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగాయి. ఈ క్రీడా కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,ఎపిఎస్ ఎస్ఎస్ఏ ఉషారాణి, మన్నారీ సపోర్టింగ్ ప్లాంట్ హెడ్ జిందాల్ తదితరులు పాల్గొన్నారు. తొలుత సంయుక్త ప్రాంతీయ కేంద్రం డైరెక్టర్ పి మనోజ్ కుమార్ మాట్లాడుతూ వికలాంగుల పిల్లలకు పునరావాస చికిత్సలు మాత్రమే కాకుండా వారిని క్రీడల్లో ప్రోత్సహించడానికి, వారిలో దాగి ఉన్నటువంటి నైపుణ్యతను వెలుగు తీయడం కోసం సిఆర్‌సి నెల్లూరు వారు దివ్యాంగుల క్రీడా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల కోసం చేస్తున్నటువంటి ప్రత్యేక చికిత్సలను అభినందిస్తున్నామన్నారు.మన్నారి సపోర్టింగ్ ప్లాన్ హెడ్ జిందాల్ మాట్లాడారు. అనంతరం ఏపిఎస్ ఎస్ఎస్ఏ ఉషారాణి ప్రసంగించారు.

అన్న క్యాంటీన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు :నగరపాలక సంస్థ నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లను సచివాలయ మహిళా ప్రొటెక్షన్, ఆమెనిటీస్ కార్యదర్శులు ప్రతిరోజు పర్యవేక్షించాలని అదనపు కమిషనర్ నందన్ ఆదేశించారు. హారనాథపురం కూడలిలోని అన్న క్యాంటీన్ ను అదనపు కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. సచివాలయ కార్యదర్శులు ప్రతిరోజు తనిఖీ చేసి నాణ్యత, మోతాదు తదితర అంశాలను క్రమం తప్పకుండా, క్షుణంగా పరిశీలించి నివేదికలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందజేయాలని ఆదేశించారు.



మాట్లాడుతున్న పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ కృష్ణశ్రీ

నాణ్యమైన పొగాకు దిగుబడికి సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు జాతీయ పొగాకు పరిశోధన సంస్థ, పొగాకు బోర్డు ఆధ్వర్యంలో పొగాకు లో చేపట్టాల్సిన ఉత్తమ యాజమాన్య పద్ధతులపై దక్షిణ ప్రాంత తేలిక నేలలు, నల్ల రేగడి నేలలు పొగాకు రైతులకు, సిబ్బందికి, గురువారం శిక్షణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పొగాకు బోర్డు గుంటూరు నుంచి మేనేజర్ ప్రొడక్షన్ , రీజినల్ మేనేజర్ కష్ణ శ్రీ , మేనేజర్ ఎక్స్‌టెన్షన్ దామోదర్, మేనేజర్ మార్కెటింగ్ , ఎక్స్‌పోర్ట్స్ శ్యాం ప్రసాద్, కందుకూరు సిటిఆర్ఐ హెడ్ అనురాధ, ఇతర శాస్త్ర వేత్తలు ఇతర కంపెనీ ప్రతినిధులు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ రైతులు పొగకులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు చేపట్టి నాణ్య మైన పొగాకు పండించాలని తెలిపారు. దీనికోసం పొగాకు పంటకు ముందు పచ్చి రొట్ట పైరు సాగుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు అడిగిన సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేవారు.అన్ని వేలం కేంద్రాల పొగాకు రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

'కందుకూరు' నియోజకవర్గంలో
సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజవర్గ సమస్యల పరిష్కారం కోసం కందుకూరు నియోజకవర్గం అభివద్ధి కమిటీ ఛైర్మన్ మాజీ ఎంఎల్ఎ డాక్టర్ ది వి శివరాం గురువారం రాష్ట్ర సచివాలయంలోరాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,రాష్ట్ర నీటిపా రుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పట్టణ అభివద్ధి శాఖ మంత్రి నారాయణ, దేవాదాయ శాఖ మంత్రి అనం రామ్ నారాయణ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రాలను కలుసుకున్నారు. మంత్రి సత్యప్రసాద్‌తో శివరాం మాట్లాడుతూ కందుకూరు తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో పెట్రోల్ బంకు ఏర్పాటు వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని పెట్రోల్ బంకు ఏర్పాటును నిలుపుదల చేయాలని కోరారు. నిమ్మల రామానాయుడకు రాళ్లపాడు రిజర్వాయర్ కుడి కాలువ అభివద్ధి పనులు గురించి వివరించారు. శివరాం వెంట నియోజకవర్గ అభివద్ధి కమిటీ నాయకులు తోకల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.


మంత్రి కొల్లు రవీంద్రతో దివి శివరాం, తదితరులు

అవుట్ సోర్సింగ్ టీచర్ల
సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి-నెల్లూరు : గిరిజన గురుకులాల్లో ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ రూరల్, సర్వేపల్లి శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలకు టీచర్లు వినతిపత్రాలు అందజేశారు. గురువారం నగరంలోని రూరల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయాల్లో వారిని కలిసిన గిరిజన గురుకుల టీచర్స్ యూనియన్ నాయకులు తమ వేతన సమస్యలను వివరించారు. గిరిజన గురుకుల టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు తార, కె.వి రమణ లు ,యూనియన్ సమస్యలను వివరించారు. యూనియన్ నాయకులు కె. శ్రీనివాసులు,క్రిష్ణ, రాజ్యలక్ష్మి,కళ్యాణ్, క్రిష్ణ, సునీల్,సుభాహాని ఉన్నారు.


ఎంఎల్ఎ సోమిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సమగ్ర సమాచారం అందజేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి స్టాంపులు , రిజిస్ట్రేషన్ ల శాఖ ఐ.జి.ఆర్.ఎస్. వెబ్సైటు లో నమోదు చేసేందుకు అవసరమైన సమగ్ర వివరాలను ఆ శాఖకు అందించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ రెవెన్యూ విభాగం అధికారులను ఆదేశించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం స్టాంపులు , రిజిస్ట్రేషన్ శాఖ నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం సిబ్బంది తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు


ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న దృశ్యం

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండల వ్యవసాయ శాఖ అధికారి వివి శిరీష రాణి, ముత్తుకూరు మండల వ్యవసాయ శాఖ అధికారి జోత్స్న రాణిలు ఎరువులు, పురుగు మందుల దుకాణా లను తనిఖీ చేశారు. చేశారు. వారు ఎరువుల డీలర్లు లైసెన్సులను పరిశీలించారు. ఎరువు లను సరఫరా చేసే కంపెనీల ఉత్పత్తులను ఫారం వో ద్వారా పొందుపరచుకోవాలని సూచించారు. ఎరువులను ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని తెలిపారు.వ్యవసాయ అధికారులు, డీలర్లు ఉన్నారు.

ఘనంగా అష్ఫాఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ వర్ధంతి

ప్రజాశక్తి-కోవూరు :స్వాతంత్ర్యం కోసం కుల మతాలకు అతీతంగా పోరాడిన వ్యక్తులు పండిత్ రాంప్రసాద్ బిస్మిల్ అష్ఫాఖుల్లా ఖాన్ అని వారి స్ఫూర్తిని సమాజానికి తెలియజేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్కె చాన్‌బాషా తెలిపారు. గురువారం స్థానిక సీతాపా లయ్య భవనంలో రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లాఖాన్ చిత్రపటాలకు పూలమాలేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎస్కె ఖాజావల్లి, చాన్‌బాషాలు మాట్లాడారు.


నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు కులమతాలకు అతీతంగా పోరాటం చేస్తే నేటి కేంద్ర ప్రభుత్వం కులాలకు మతాలకు మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందుతుందని అటువంటి వారందరూ కూడా అష్ఫాఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ ల చరిత్రను తెలుసుకోవాలన్నారు. మతోన్మాదుల మాటలు విని ప్రజలు మోసపోవద్దని, లౌకికత్వం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం పనిచేసిన వారి చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలన్నారు. కార్యక్ర మంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్కెబాబు, సర్దార్ అహ్మద్, పాతిమ, యు.వి.రమణయ్య, గండవరపు బుజ్జయ్య, బాషా, సుబ్బారావు, పెద్దబ్బయ్య, రమేష్, సురేష్, బాబు మేస్రీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి:పట్టణంలోని రేడియన్స్ స్కూల్లో అష్ఫాఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ 97వ వర్ధంతిని ఆవాజ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అవకాశం ఉన్న మండలాల్లో డివిజన్ల పరిధిలో వారి వర్ధంతి కార్యక్రమాలను జిల్లా కమిటీ పిలుపుమేరకు ఘనంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం మసూద్, ఆవాజ్ కమిటీ సభ్యులు నజీర్ బాషా, హీనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఆత్మకూరు ఆవాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో, వీరకిశోరం " అష్ఫా ఖుల్లాఖాన్ 97వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని , శ్రీ సుల్తాన్ షహీద్ దర్గా సెంటర్ లో అష్ఫా ఖుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆవాజ్ ఆత్మకూరు మండల కమిటీ కార్యదర్శి, పి. ఎజ్దానీబాషా మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు

ప్రజాశక్తి అనంతసాగరం:గ్రామపంచాయతీల అభివృద్ధికిప్రణాళికలు రూపొందించుకొని గ్రామాల అభివృద్ధికి దోహద పడాలని ఎంపీపీ పి. సంపూర్ణమ్మ కోరారు. లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ రెండవ రోజు శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకొనిగ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది సర్పంచులతో సమన్వయం చేసుకొని విద్య ఆరోగ్యం అందరికీ అదే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీడీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2047 వ సంవత్సరం నాటికి పేదరిక నిర్మూలన, అందరికీ ఉపాధి కల్పన, పరిశుభ్రమైన గ్రామాల ఏర్పాటు, అందరికీ ఆరోగ్యం, ఆర్థిక రంగంలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలోఈ ఓ పి ఆర్ డి తిరుపతయ్య, ఏపిఎం రమణ రావు,పంచాయతీ కార్యదర్శులు శ్రీనివసరావు, పవన్, వెల్ఫేర్ అసిస్టెంట్ మురళి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

అర్జీలకు తప్పక పరిష్కారం

ప్రజాశక్తి-కోవూరు:రెవెన్యూ సదస్సులో వచ్చే అర్జీలను నిశితంగా పరిశీలించి వాటికి తప్పక పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని కోవూరు తహశీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. కోవూరు మండలం, పడుగుపాడు సచివాలయంలో గురువారం రెవెన్యూ గ్రామ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని రైతులు రెవెన్యూ పరంగా ఏమైనా సమస్యలుంటే వాటిని పూర్తి సమాచారంతో ఈ సదస్సుల్లో అర్జీలె ఇస్తే వాటిని పరిష్కరించి తగు పరిష్కారం చూపేలా చూస్తామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ రెవెన్యూ సదస్సులను రైతులు పూర్తిస్థాయిలో ఉ పయోగించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:మండల పరిధిలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సర్పంచులకు, మండల అధికారులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమ శిబిరంలో ముఖ్య అతిథిగా ఎన్ ఐ ఆర్ డి స్టేట్ అబ్జర్వర్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించుటకు గ్రామపంచాయతీ సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఎంపీడీఓ పి. ప్రసన్నకుమారి మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వాలు, ఉద్యోగులు కలసి పనిచేసే పేదరికం లేని సమాజ నిర్మాణానికి దోహదపడాలన్నారు. జల జీవన్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ శర్మ తాగు నీరు ఆవశ్యకతపై తగు సూచనలు తెలియజేశారు.కార్యక్రమంలో విస్తరణ అధికారి డి.రమేష్, వెలుగు ఎపిఎం సతీష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ రవితేజ, ఎంపిహెచ్ఓ షఫీ ముఖ్య వక్తలుగా వ్యవహరించారు. ఈ శిక్షణలో పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, సర్పంచులు పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు ఉండాలి

ప్రజాశక్తి-కోవూరు :మండలంలోని పలు ఎరువుల దుకాణాలను విడవలూరు మండల వ్యవసాయాధికారి పి. కృష్ణయ్య ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇనమడుగు, చెర్లోపాలెం, కోవూరులోని పలు ఎరువుల దుకాణాలను నిశితంగా పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి షాపులో నోటీసు బోర్డులో ఎరువులకు సంబంధించిన స్టాక్ వివరాలను తప్పక నమోదు చేయాలన్నారు. అదేవిధంగా నోటీస్‌బోర్డులో ఎరువుల ధరలు కూడా తప్పక ఉండాలన్నారు. ఎరువులు అమ్మే విషయంలో వారికి సంబంధించిన వేలిముద్రలను ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి ఉన్నారు.

విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి-కావలి:కేంద్ర ప్రభుత్వ సహకారంతో నెహ్రూ యువ కేంద్రం వారు నిర్వహించిన కావలి డివిజన్ స్థాయి అథ్లెటిక్స్ షాట్ పుట్ విభాగంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి ఎం.నవదీప్ ద్వితీయ స్థానంలో మెడల్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం అభినందన సభ నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని కళాశాల కరస్పాండెంట్ ఎస్.వెంకయ్య ,డైరెక్టర్స్ ఎం.కొండయ్య, పివిఎస్.ప్రసాద్, కళాశాల గౌరవ సలహాదారు నందనవనం మధుసూదన్ రావు కళాశాల ప్రిన్సిపల్ టీవీ. లుకోధర్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు.



ఎస్ఐ జమాల్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కావలి:హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి వన్‌టౌన్ ఎస్. ఐ. జమాల్ వలి పుట్టినరోజు సందర్భంగా గురువారం సంస్థ సభ్యులు కావలి 1 వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆయనను కలసి, దుశ్శాలువతో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా హ్యాపీ సేవా సంస్థ గౌరవాధ్యక్షులు షేక్. ఖాదర్ బాషా మాట్లాడుతూ మంచి సేవా తత్పరులు జమాల్ భాయ్ అని తెలిపారు. నిరుపేదలకు వస్త్రదానం చేయడం ఎంతో అభినందనీయమన్నారు.కార్యక్రమంలో సయ్యద్. ఘనిబాషా, షేక్. ఖాదర్ బాషా, లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి, తదితరులు అభినందించారు.

ముగిసిన ఫుట్ బాల్ కోచింగ్ క్యాంప్

ప్రజాశక్తి-కావలి: విక్రమ సింహపురి యూనివర్సిటీ ఫుట్ బాల్ కోచింగ్ క్యాంప్ స్థానిక విక్రమసింపులు యూనివర్సిటీ కళాశాల కావలిలో ఈనెల14 వ తారీఖు నుంచి19వరకు జరిగింది. ఈ టీం 22వ తారీకు పెరియార్ యూనివర్సిటీ సేలం మీద మొదటి మ్యాచ్ తలపడుతుంది. ఈ టీంకు డాక్టర్ ఆర్ మాల్యాద్రి ముఖ్యఅతిథిగా విచ్చేసి, యూని వర్సిటీకి కీర్తి ప్రతిష్టలు తీసుకొని రావాలని కొనియాడారు ఈ కార్య క్రమంలో కోచింగ్ క్యాంప్ కి కోచ్ గా నవీద్, పర్యవేక్షకుడిగా కళాశాల ఫిజికల్,డైరెక్టర్,మణికంఠపాల్గొన్నారు.

యూరియా కోసం అగచాట్లు..


యూరియా కోసం రైతులు క్యూలో ఉన్న దృశ్యం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : రబీ సీజన్ ప్రారంభం కావడంతో జిల్లాలోని పలు మండలాలలో వరి సాగు చేపడుతున్నారు. ప్రస్తుతం నాట్లు పూర్తి చేసుకున్న రైతులు గత వారం రోజులుగా యూరియా కోసం నానా అగచాట్లు పడుతున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్న పలువురు ఎరువుల వ్యాపారులు రైతులను అనేక విధాలుగా ఇబ్బందులు పెడుతు న్నారు. ఈ సీజన్ కు దాదాపు 1 లక్ష మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ప్రస్తుతానికి 50వేల మెట్రిక్ టన్నులు సరఫరా అయినట్లు జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి తెలిపారు. ఈ మేరకు బుచ్చిరెడ్డిపాలెం మండలంలో వవ్వేరు కోపరేటివ్ బ్యాంకుకు 35 మెట్రిక్ టన్నుల యూరియా గురువారం గోదాములో చేరింది. ఈ యూరియాను ఎటువంటి ఆటంకాలు లేకుండా రైతులకు సరఫరా చేయవలసి ఉంది అయితే సహకార సంఘాల పరిధిలో యూరియా కోసం రైతులు భారీగా కొనుగోలుకు వచ్చారు. పలుకుబడి కలిగిన రైతులకు మాత్రం యూరియాను పరిమితికి మించి ఆయా సగహార సంఘాల ఇవ్వడంతో గంటల తరబడి లైన్లో ఉన్న తమకు యూరియా అందడం లేదని బుచ్చిరెడ్డిపాలెం మండల పరిధిలోని సన్నా, చిన్న కారు రైతులు ఆరోపిస్తున్నారు. చేసేది ఏమీ లేక రైతులు ప్రయివేట్ ఎరువుల వ్యాపారుల వద్దకు చేరగా అవసరాన్ని అదునుగా తీసుకున్న కొంతమంది వ్యాపా రులు దుక్కి పిండి కొంటేనే యూరియా ఇస్తామని నిబంధనలు పెట్టడంతో అవసరం లేకపోయినా దుక్కి పిండితో యూరియా కొనవలసి వస్తుందని రైతులు వాపోతున్నారు. ఎకరాకు అదనంగా సుమారు 1500 రూపాయలు ఖర్చవు తుందని రైతులు తెలిపారు. రైతుల అవసరాల ను ప్రైవేట్ ఎరువుల వ్యాపారులు బస్తాకు ప్రభుత్వ నిర్ణయించిన ధర కంటే అదనంగా వసూలు చేస్తున్నారని, బిల్లులు కూడా ఇవ్వడం లేదని రైతులు ఆరోపిస్తు న్నారు. ఎరువుల వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధిక ధరలకు యూరియాను అమ్మిన దుక్కిపిండి అవసరం లేని వారికి బలవంతంగా అమ్మాలని చూసిన తమ దష్టికి వస్తే ఆ వ్యాపారులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజాశక్తి-కోవూరు

జిల్లాలో ప్రస్తుత సీజన్లో యూరియా కొరత లేదని ఈ విషయంలో సాగు చేసే రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయాదికారణి పి. సత్యవాణి అన్నారు. మండలంలోని వడుగుపాడు రైల్వే స్టేషన్ యార్డ్‌లో గురువారం ఆమె యూరియా లోడింగ్ జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఈ డిసెంబర్‌లో 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందన్నారు. ప్రస్తుతానికి 12 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇదివరకే రావడం జరిగిందన్నారు. మిగిలిన 18 వేల టన్నుల యూరియా డిసెంబర్ నెలాఖరులోగా వస్తుందన్నారు. ఈ వారంలో 8 వేల టన్నుల యూరియా వస్తుందని, ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ సీజన్లో యూరియా దొరకదని రైతులు ఎటువంటి ఆందోళన చెందొద్దని, స్టాక్ పెట్టుకోవడం వంటివి చేయరాదన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం వ్యవసాయం సాగు చేసే రైతులు వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు వాడుకోవాలని సూచించారు. ఆమె వెంట జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నర్సోజీ, కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, గూడ్స్ సూపర్‌వైజర్ జనార్ధన్, ఐపిఎల్ కంపెనీ సేల్స్ మేనేజర్ నారయ్య, తదితరులున్నారు.


రైల్వే స్టేషన్‌లో పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి మర్రిపాడు...... మండలకేంద్రంలోని బీసి కాలనీలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణం పనులను టీడీపీ నాయకులు మాలపాటి వెంకటేశ్వర్లు, చెన్న కష్టారెడ్డి, తోడేటి నరేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలనుండి మట్టిరోడ్డు పై గుంతలు ఏర్పడి గ్రామస్థులు నడిచేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారు.సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతుండడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలోపల్లెల్లో మౌలిక సదుపాయాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్గ్రామాల అభివద్ధికి అధిక ప్రాధాన్యత నిచ్చి సీసీ రోడ్లు, చెట్ల పెంపకం కుప్రాధాన్యత నిచ్చారన్నారు .గతంలో ఎన్నడూ లేనివిధంగా పంచా యతీల అభివద్దే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.



ఆత్మకూరులో సీసీ కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :ఆత్మకూరు పట్టణం, మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కొద్ది రోజులుగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆత్మకూరు పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించిన పోలీసులు వాటి ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. గతంలో ఏర్పాటు చేసిన వాటిలో పనిచేయని సీసీ కెమెరాలను మార్చి ఆ ప్రాంతంలో కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మరమ్మతులకు గురైన సీసీ కెమెరాలలో ఉపయోగపడే వాటిని సరిచేసి మరికొన్ని ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తామన్నారు.. పట్టణ పరిధిలో ఎటువంటి నేరాలకు పాల్పడిన వెంటనే గుర్తించే విధంగా పట్టణంలో పూర్తిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని పోలీస్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేస్తామని ఆత్మకూరు సిఐ గంగాధర్ తెలిపారు.


యోగా చేస్తున్న దృశ్యం

యోగాతో ఆరోగ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: చక్కని ఆరోగ్యం కోసం శారీరక వ్యాయామం ప్రతి ఒక్కరికీ అవసరమని సిఐ గంగాధర్ అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో పోలీసులు వారి పిల్లలతో యోగాసనాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ గంగాధర్ మాట్లాడుతూ యోగాలాంటి వాటిని రోజు అభ్యసన చేస్తే శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా లభిస్తుందన్నారు. ప్రతిరోజూ ఉదయం పూట చేయడం వల్ల రోజంతా ఉత్సాహంగా చురుగ్గా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది. పిల్లలు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి

ప్రజాశక్తి- కావలి.:పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానించిన వారు జాతికి క్షమాపణ చెప్పాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. గురువారం కావలి పట్టణంలోని బ్రిడ్జి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ రెండురోజుల క్రితం పార్లమెంట్‌లో చర్చ జరిగిన సందర్భంగా కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా అంబేద్కర్ గురించి అవమానకరంగా మాట్లాడారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిరోజూ అంబేద్కర్‌ను భుజాన వేసుకొని తిరుగుతుం టారన్నారు. అంబేద్కర్ ఒక్కరే వీరికి దొరికారని అమిత్‌షా కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి అంబేద్కర్‌ను అవమానకరంగా మాట్లాడారని తెలిపారు. పాలక పార్టీ, ప్రతి పక్ష పార్టీఅంబేద్కర్ చిత్రపటాలను పట్టుకొని ఒకరునొకరు దూషించు కుంటున్నారు. వారు వ్యక్తిగతంగా దూషించుకోవచ్చు! కాని వారు అంబేద్కర్‌ను మధ్యన పెట్టి దూషిస్తున్నారని ఇది భారతజాతికి అవమానం అన్నారు ఈవిధంగా మరొకసారి జరిగితే అధికార పార్టీ కి బుద్ధిచెపుతామని తెలిపారు. ఇప్పటికైనా అమిత్‌షా భారతజాతి కి క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఆలూరి బ్రహ్మయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు జరుగుమల్లి విజయరత్నం, రమేష్, జనార్ధన్, జి తిరుపతి, అనేకమంది పాల్గొన్నారు.




ధర్నా చేస్తున్న దళిత నాయకులు

ప్రజాశక్తి-కావలి:భారత పార్లమెంట్ లో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పై చర్చ జరుగుతుండగా అంబేద్కర్ గురించి విలువ లేని వ్యాఖ్యలు చేసిన అమిత్ షా అంబేద్కర్ కు క్షమాపణలు చెప్పాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి, పార్లమెంట్ సభ్యుడిగా అడుగు పెట్టిన అమిత్ షా " అంబేద్కర్ ని ఎన్ని సార్లు గుర్తు చేస్తారు?దానికి బదులుగా పరమేశ్వరుడిని తలుచుకుంటే 7 జన్మల పుణ్యం వస్తుందని"అవహేళన చేశాడని తెలిపారు.ఈ విషయమై పార్లమెంట్లో ప్రతిపక్షపార్టీలు నిలదీస్తే, ఖండించాల్సిన ప్రధాని నరేంద్రమోడీ అమిత్ షా ను వెనకేసుకు రావడం సరికాదన్నారు. దీనిని ప్రజలు, ప్రజాతంత్రవాదులు ఖండించాలని కోరారు.అమిత్ షా ను పార్లమెంట్ మెంబరుగా, మంత్రి గా తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి.:రాజ్యాంగ దినోత్సవాల వజ్రోత్సవాలు అంటూ పెద్దఎత్తున ప్రచారం చేస్తూ ఏ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం పార్లమెంటు ఏర్పడిందో! ఆ పార్లమెంటు సమావేశాల్లో " అంబేద్కర్ పేరును తలచుకుంటూ కూర్చునే బదులు దైవనామ స్మరణ చేసుకుంటే స్వర్గం ప్రాప్తించేది !" అని అంటూ రాజ్యాంగనిర్మాతను కించపరుస్తూ కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడ్డం రాజ్యాంగాన్నే తూలనాడినట్లని, తలవంపులు తెచ్చినట్లని మహిళా సామాజిక కార్యకర్త, విశ్రాంతప్రధానోపాధ్యాయురాలు చాకలకొండ శారద ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజాతంత్రవాదులంతా ఇప్పటికే గళాలు విప్పి దీనిని తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు.

సమస్యలు పరిష్కరిస్తా

ప్రజాశక్తి-ఉదయగిరి: సామాజిక ఆరోగ్య కేంద్రంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కారంకు కృషి చేస్తానని శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీకి నూతనంగా ఎన్నికైన సభ్యులతో ఎమ్మెల్యే కాకర్ల అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సామాజికేంద్రానికి మంజూరయ్యే నిధులపై చర్చించినట్లు తెలిపారు ముఖ్యం గా డాక్టర్ల సమస్య వేధిస్తుందని సమస్యపై అసెంబ్లీలో మాట్లాడినానని తెలిపారు సమస్య త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు చిన్నపిల్లల డాక్టర్ ఫిజీషియన్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఉన్నాయన్నారు మెట్ట ప్రాంతానికి సంబంధించిన ఆసుపత్రికి గ్రామీణ ప్రాంతం నుంచి మహిళలు ఎక్కువగా వస్తూ ఉంటారు కాబట్టి మహిళ గైనకాలజిస్ట్ అవసరం ఉందని అన్నారు ఆసుపత్రి నిర్మాణ శైలి బాగుందని మౌలిక వసతులు కల్పించుకోవడం ఎంతైనా అవసరం అన్నారు మొదటిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో డిడిఓ డాక్టర్ అనూష, ఎంపీడీఓ అప్పాజీ, ఈవో అండ్ పి ఆర్ డి కరీముల్లా, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కలివల జ్యోతి, మండల కన్వీనర్ చింతల బోయిన బయన్న, శాంతి షేక్ రియాజ్, సయ్యద్ సందాని, సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

ఆగిన నీరు తొలగింపు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:మండల పరిధిలోని అనుముసముద్రంపేట పంచాయితీ సమీపంలో గల సాయిబాబా గుడి దగ్గర ఉన్న బ్రిడ్జి పైన నీరు చేరి ఉన్నాయని, ఆ నీటిని తొలగించాలని ఆర్ అండ్ బి అధికారులకు ఇటీవల సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ విన్నవించారు.ఆర్ అండ్‌బి అధికారులు స్పందించి బీరా పేరు బ్రిడ్జిపై నిలిచి ఉన్న నీటిని తొలగించారు.



మాధవరెడ్డి మృతి టిడిపికి తీరని లోటు

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని విరువూరు పంచాయతీ ఉపసర్పంచ్ పాలకొల్లు భాస్కర్ రెడ్డి సోదరుడు పాలకొల్లు మాధవరెడ్డి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని పలువురు తెలుగుదేశం నాయకులు సంతా పాన్ని తెలియజేశారు. మాధవరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం స్వగ్రామం తూర్పు పాలెంలో మృతిచెందారు. పలువురు టిడిపి నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఉపసర్పంచ్ భాస్కర్ రెడ్డిని ఓదార్చి సంతాపం తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో గంగవరపు పుల్లయ్య, మాలెం హజరత్ రెడ్డి, రఘురాములు రెడ్డి, తదితరులున్నారు.



విద్యుత్ షాక్ తో గేదె మృతి

ప్రజాశక్తి దుత్తలూరు

మండలం కమ్మవారి పాలెం హెరిటేజ్ పాల డైరీ సమీపంలో విద్యుత్ శాఖ తో గేద మతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది.వివరాల మేరకు దుత్తలూరు పంచాయితి లోని కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన నూతేటి ఓబయ్య కి చెందిన గేదే రోజులాగే మేతకు వెళ్ళినిదని తెలిపారు.ఆ సమయంలో తెగిపడిన విద్యుత్ వైర్లు తగలడంతో గేదె చనిపోయిందని యజమాని ఓబయ్య తెలిపారు.దీనివలన ఆయనకు సుమారు అరవై వేల రూపాయలు నష్టం వాటిల్లిందని తెలిపారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోని పొలాలలో వర్షాల కారణంగా తెగి పడిఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

పోలీసు స్టేషన్‌లో డిఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి-సంగం

స్థానిక పోలీస్ స్టేషన్ ను ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా ఆత్మకూరు డిఎస్పీ వేణుగోపాల్ తనిఖీ చేశారు.డిఎస్పీ వేణు గోపాల్ కు సిబ్బంది రోల్ కాల్ తో స్వాగతం పలికారు.స్టేషన్ లో పరిసరాలను పరిశీలించి.. రికార్డులు తనిఖీ చేశారు.సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్, సంక్రాంతి సెలవు లకు వెళ్లే ప్రజలు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ సేవల ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పండుగలకు ఊర్ల కు వెళ్ళే వారు తప్పనిసరిగా పోలీస్ లకు సమాచారం అందించా లన్నారు. వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిం చారు. గంజాయి పై ప్రత్యేక దృష్టి సారించామని.. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రలోభాలకు గురికాకుండా సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో సీఐ వేమారెడ్డి,ఎస్సై రాజేష్,సిబ్బంది పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పాటూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో హ్యాండ్‌బాల్ మహిళల జిల్లా జట్టు ఎంపికలు నెల్లూరు జిల్లా అడహక్ కమిటీ చైర్మన్ ఎన్. విక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎంపి కల్లో జిల్లా నలుమూలల నుంచి 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రస్తుతం ఇక్కడ ఎంపికైన హ్యాండ్బాల్ మహిళల జట్టు ఈ నెల 21, 22 తేదీల్లో బుచ్చిరెడ్డిపాలెంలోని రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం క్రీడా మైదానంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు భీమతాటి వెంకటరమణయ్య, మధుసూదన్‌రావు, ప్రవీణ కుమారి, శ్యామ్, ప్రదీప్, రెయిన్‌బో స్కూల్ కరస్పాండెంట్ చిట్టిబాబు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్

ప్రజాశక్తి-కావలి:కావలి పట్టణ పరిధిలో16వ వార్డు, సెక్రటరీయేట్ 14 ఇందిరమ్మ కాలనీ, ఫ్యాక్టరీ కాలనీ, చంద్రబాబు నాయుడు కాలనీ, న్యూఅండ్, ఓల్డ్,వినాయక కాలనీ, 108 కాలనీ పరిసర ప్రాంతాలలో ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు దోమల బెడల నియంత్రణకు మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ ఆదేశాలమేరకు ఫాగింగ్ చేశారు. ఇకపై ప్రతిరోజూ ఫాగింగ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ అప్పాజీ

నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి:మండలంలో నిర్మాణ దశలో ఉన్న మినీ గోకులాలు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఎంపీడీఓ అప్పాజీ పేర్కొన్నారు. గురువారం స్థానిక పట్టణంలోని స్త్రీ శక్తి భవన్లో మండల ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31 లోగా గోకులాల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. హార్టికల్చర్ సంబంధించి రైతులు ఈనెల 25 లోగా సూచించిన మొక్కలను నాటుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలన్నారు. పనులు కోరే ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డు కలిగి ఉండేలా సిబ్బంది చూడాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాసులు, ఈసి టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి:కావలి పట్టణం కచ్చేరి మిట్ట నివాసులు లంకపల్లి. శ్రీనివాస్ రావు తండ్రి లంకపల్లి. నరసింహారావు పదవ వర్ధంతి సందర్భంగా సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్ష ణలో ఉన్న పిల్లలకు గురువారం నిత్యావసర వస్తువులు, బియ్యం వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కీ శే లంకపల్లి నరసింహ రావు కుమారుడు లంకపల్లి శ్రీనివాస్ రావు, సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి-సంగం

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సుస్థిరాభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులకు రెండో రోజు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలను రాష్ట్ర పరిశీలకులు రమేష్ పరిశీలించారు.ఈ మేరకు పంచాయతీల అభివృద్ధి పై వారికి పలు సూచనలు, సలహాలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొమ్మిది అంశాలను గ్రామాల్లో అమ లు చేసి పంచాయతీలను ప్రణాళి కాబద్ధంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు.అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో డిఎల్‌పిఒ నారాయణ, ఎంపీడీఓ షాలెట్, వెంగారెడ్డిపాలెం సర్పంచ్ ఆనం ప్రసాద్ రెడ్డి, ఇఒపిఆర్‌డి ప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం

ప్రజాశక్తి దుత్తలూరు

మండల కేంద్రమైన దుత్తలూరు గ్రామ సచివాలయం బిట్ -2 లో గురువారం గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ అఫిసర్ డీ ఈ ఓ పాల్గొన్నారు గ్రామ ప్రజలు పాల్గొని భూ సమస్యలు సంబంధించిన విషయాలను స్థానిక తహశీల్దార్ వై నాగరాజుకు వివరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వారు వారి పొలాలకి సంబంధించిన సమస్యల్ని అర్జీల రూపంలో వారి వద్ద నుంచి స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ వారు మాట్లాడుతూ, వీలైనంత త్వరగా భూ రీ సర్వే సదస్సుల్లో వచ్చిన ప్రతి అర్జీలను పరిశీలించి సమస్యలకు మార్గం చూపుతానని అన్నారు. అదేవిధంగా దేశానికి రైతే రాజు అని రైతు బాగుంటేనే మనం బాగుంటామని అన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.